VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 78 | విజయవాడ 24-6-74 సోమవారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

STATE INFORMATION (ANDHRA PRADESH) HYDERABAD.

704460

రు. 55 వేల ఆభరణాలు అదృశ్యం

నెల్లూరులో ఒక ఆర్థిక కార్పొరేషన్ లాకర్ నుంచి

నెల్లూరు, జూన్ 24

స్థానిక సైనస్ కార్పొరేషన్ లాకర్ నుంచి రు 55 వేలు విలువగల బంగారపు, వెండి వస్తువులు 19 వ తేదీ రాత్రి అదృశ్యమయ్యాయి. పంతపేటలో గల ఈ కార్పొరేషన్ యజమాని పోలీసులకు చేసిన నివేదికలోనే ఈ విషయం తెలిపారు.

ఈ లాకర్‌లో రు. 1½ లక్షకు పైగా విలువగల వస్తువులు వున్నాయని, అందులో కొద్ది మొత్తమే అదృశ్యమయ్యాయని చెప్పబడుతున్నది.

వూహాగానాలపై రాష్ట్రపతి ఆశ్చర్యం!

న్యూఢిల్లీ, జూన్ 23

రాష్ట్రపతిపదవికో అను కొనసాగరాదని నిర్ణయించుకున్నట్లు వచ్చిన వూహాగానాలపట్ల శ్రీ వి.వి. గిరి ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

తనను కలుసుకున్న వారితో దుస్తుల సందర్భంగా తిరిగి కొనసాగరాదనే అభిప్రాయాన్ని శ్రీగిరివ్యక్తం చేసినట్లుగుబీవత్తా వార్తలు వచ్చాయి.

మొత్తం ఈ సమస్యను జాగ్రత్తగా పరిశీలిస్తున్నానని వి. టి. ఐ. విలేకరికి శ్రీ గిరి చెప్పారు. తానెలువంటి అభిప్రాయాలను ఎవరికి చెప్పలేదని, నిర్ణయం చేసుకున్న తర్వాత ప్రజలకు దానిని తెలియచేస్తానని అన్నారు.

అధికారంలో వుండాలని శ్రీ గిరి పట్టుబట్టటం లేదని రాష్ట్రపతి సన్నిహితవర్గాలు తెలిపాయి. వివిధ వర్గాలనుండి వచ్చిన అనేక అభిప్రాయాలను, సూచనలను ఆయన యింకా పరిశీలిస్తూనే వున్నారు. ఆయనింకా ఇదమిద్దంగా నిర్ణయించుకోలేదని మరో వర్గం తెలిపింది.

ఈ సమస్యపై శ్రీమతి గాంధీ, శ్రీ సి. వి. గిరిలు యింకా చర్చించినట్లు కానవచ్చటం లేదని యీ వర్గాలు అన్నాయి.

వై. బి. చావన్ మాస్కో ఆగమనం

మాస్కో, జూన్ 23

భారత ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడిక్కడకు వచ్చిన సందర్భంగా సోవియట్ ఆర్థిక మంత్రి వాసిలిగ్నట్యుక్‌తో స్వాగతం చెప్పారు.

అధికార పర్యటనకై వచ్చిన శ్రీ చావన్ వెంట ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ యం. జి. కౌల్, సహాయ కార్యదర్శి శ్రీ బి. జాన్‌లు వున్నారు.

శనివారం వరకు యిక్కడ వుండే శ్రీ చావన్ రేపు సోవియట్ ప్రభుత్వ నాయకులతో ఆర్థిక సహకారాన్ని చర్చిస్తారు.

త్వరలోనే భారతదేశంచే హైడ్రోజన్ బ్రేలుడు నిర్వహణ

న్యూఢిల్లీ, జూన్ 23

భారతదేశం త్వరలోనే శాంతియుత ప్రయోజనాలకు హైడ్రోజన్ (థర్మోన్యూక్లియర్) బేలుడు నిర్వహించ వచ్చునని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రస్తుతం అందుకొరకు ముమ్మరంగా వన్నాహాలు కొనసాగుతున్నాయని ఆ వర్గాలు వెల్లడించాయి.

అనుకొన్నట్లే అణ్విస్త్రీకరణలు కొనసాగితే భారతదేశం సమీప భవిష్యత్తులోనే అద్భుత ప్రయోగం నిర్వహించగలదని భావిస్తున్నారు.

హైడ్రోజన్ బేలుడును దృష్టిలో పెట్టుకొనే, మే 18 నాటికంటె అత్యద్భుతమైన పటన జరగవచ్చునని భాబా అటమిక్ రిసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రామన్న ఇటీవల అన్నారని భావిస్తున్నారు.

కాస్త్రవేత్తల సమావేశంలో ఆయన పై విధంగా అన్నారు.

హైడ్రోజన్ ప్రయోగానికి అణు ప్రయోగంకంటె గట్టి ఉక్కు కేసు అవసరమని. ఇందులో వ్యయభూయిష్ఠం కానీ, యురేనియం కానీ వుంచుతారు. డిటిరియం, ట్రిటిరియం ఉన్న మరో చిన్న కేసుమకూడా ఈ పెద్ద కేసులో వుంచుతారు.

అణుబేలుడు సందర్భంగా వెలువడే శక్తికంటే హైడ్రోజన్ బేలుడు సందర్భంగా ఎక్కువశక్తి వెలువడుతుంది.

ప్లుటోనియం బేలుడులాగే థర్మోన్యూక్లియర్ (హైడ్రోజన్) బేలుళ్ళను కూడా కాలువలు తవ్వడానికి అనకట్టలు నిర్మించడానికి ప్రయోజనమైన గోతులు తవ్వడానికి వినియోగించు కోవచ్చు.

టూర్యంలోని గాస్, నూనెలను జయపికి పీయడానికిగూడా థర్మోన్యూక్లియర్ బేలుడు నుపయోగ పెట్టుకోవచ్చు.

బేలుడు శక్తిపై అదుపు

బీకే భాబా అటమిక్ రిసెర్చ్ సెంటర్‌లోని శాస్త్రవేత్తలు బేలుడు శక్తిని అదుపులో వుంచుకుని విధానాన్ని రూపొందిస్తున్నారు.

థర్మోన్యూక్లియర్ బేలుడులో బ్రహ్మాండమైన శక్తి వెల్లడుతుంది. దీనిని అదుపులో పెట్టడంకానీ, ఈ శక్తినుంచి విద్యుత్ లేదా లాడంకానీ చాలా కష్టంతో కూడుకున్న పని.

బేలుడు సందర్భంగా భరించవలసికాని బ్రహ్మాండమైన ఇబ్బందిగల వెలువడుతుంది. కాబట్టి దీనిని అదుపులో పెట్టడం అనుకున్నంత సులువేమీకాదు. శాస్త్రజ్ఞులు బేలుడు శక్తిపై అదుపు సంపాయించడమే జరిగితే విద్యుత్‌కొరత సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుంది.

బేలుడు శక్తిపై అదుపు సంపాయించగానికి 10 లక్షల వెంటిగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రత తట్టుకునే విలువగల గట్టి కేసును మొదట నిర్మించుకోవాలి

ఉష్ణోగ్రత వెలువడిన సందర్భంగా కేసు గోడలు కరగిపోకుండా గోడల వత్తిడిని ఉష్ణోగ్రతను అదిపేసే అయస్కాంత క్షేత్రాన్ని ఎప్పుడు చేయాలని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

బేలుడు సందర్భంగా మహాశక్తితో, వేగంతో ఎగజిమ్ముతూ దూసుకువచ్చే చిన్న చిన్న కణాలను అయస్కాంత ఉచ్చులు అని వాటి వేగాన్ని తగ్గించి వాటి గమనాన్ని వక్రంగా మళ్ళిస్తాయి. ఈ విధంగా కేసును కరిగిపోకుండా కాపాడడం సాధ్యమని శాస్త్రజ్ఞులు అనిస్తున్నారు.

బీహార్‌లో 10 సీట్లకు కమ్యూనిస్టుపార్టీ పోటీ

పాట్నా, జూన్ 22

బీహార్ శాసనసభకు జరిగే సవ్వెన్నికల్లో 10 స్థానాలకు పోటీ చేయాలని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

శాసనసభను రద్దుచేయాలని కోరుతూ 49 మంది రాజీనామా చేసిన సభ్యులు గా ఎన్నికైన భాజీదు జులై 18 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

బీహార్ కమ్యూనిస్టు సమితిరెండురోజుల సమావేశం నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ నాలుగు అంశాల విధానాన్ని ఐదుగురి ప్రతిపార్టీ, గ్రూప్, వ్యక్తుల సహకారం పొందేందుకు, వారితో సర్దుబాటు చేసుకునేందుకు సంసిద్ధతను ప్రకటించింది.

మితవాద శక్తులను బుజ్జగించే, వారితో రాజీ చేసుకునే కాంగ్రెసు ప్రభుత్వ విధానాలను త్రిప్కొట్టవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ పిలుపిచ్చింది.

లూకాష్, కోటిపన్ వే, దర్భంగా, ముంగిగంజ్, జరీపూర్, జమల్పూరు, బీహార్, అమరీపూర్, దాల్‌సింగ్‌సరాయ్, జరీద్ స్థానాలలో కమ్యూనిస్టుపార్టీ పోటీ చేస్తుంది.

శాసనసభ రద్దును డిమాండ్ చేసేవారికి చెందనట్లుగా పెద్దయెత్తున ఎన్నికల్లో పాల్గొనవలసిందిగా ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ పిలుపిచ్చింది.

విద్యార్థులకు బస్ ఛార్జీల రాయితీ

హైదరాబాద్, జూన్ 23

విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగుల బస్ పాసుల ఛార్జీలను హెచ్చించటం జరిగిందని ఆర్. టి. సి కార్పొరేషన్ అధికారులు ప్రకటించారు.

ఇప్పు ఛార్జీలను జూన్ 20 వ తేదీ నుండి పెంచినప్పటికి విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు రాయితీ కొనసాగుతుంది,

కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పి. నరసింగరావు, జనరల్ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్‌లు మంత్రి కాగోట్లతో మాట్లాడుతూ నిర్వహణ వ్యయం పెరిగినప్పుడ్డా ఇప్పు ఛార్జీలు పెంచటం అవసరం అనివార్యమయిందన్నారు.

తక్కువ ఆదాయంగల్గిన సాధారణ ప్రజలకుకూడా మూడునెలల బస్‌పాస్‌లనుయిచ్చే విషయాన్ని కార్పొరేషన్ పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

కార్పొరేషన్ వ్యయాన్ని తగ్గించేందుకు కార్పొరేషన్ ప్రయత్నాలను చేస్తుందని జనరల్ మేనేజర్ అన్నారు.

సోవియట్ అమెరికా శిఖరాగ్ర సభ ప్రాముఖ్యం

మాస్కో, జూన్ 23

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ త్వరలో సోవియట్ నాయకులతో జరపబోయే చర్చల మూలంగా ఉభయదేశాల సంబంధాల్లో గొప్ప అనుకూల పరిణామం జరగవచ్చునని ఎం. ఎస్. ఎస్. వ్యాఖ్యాత రాస్తున్నాడు.

అయితే సోవియట్, అమెరికా శిఖరాగ్ర సభ పరిణామాలు ఉభయ దేశ ప్రజల పంచరాలకు మాత్రమే పరిమితమైవుండవని ఆయన అన్నాడు.

లోగడ జరిగిన శిఖరాగ్రసభల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, సామరస్య వాతావరణం మూలంగా ప్రచండ యుద్ధ ప్రమాదం గణనీయంగా తగ్గిందని ఆయన అన్నాడు.

ప్రమాదస్థాయి దాటిన బ్రహ్మపుత్ర నీటిమట్టం

గౌహతి, జూన్ 23

బ్రహ్మపుత్రనది నీటిమట్టం గౌహతి వద్ద ప్రమాదస్థాయికి మూడు సెంటిమీటర్లు, దుబ్రివద్ద ఏడు సెంటిమీటర్లు అధికంగా వుంది.

కచార్ జిల్లాలోని బారక్, మరికొన్ని ఉపనదుల నీటిమట్టాలు నేటి వుదయం ప్రమాద స్థాయిని దాటాయి.

సిల్చార్ వద్ద బారక్ నది నీటిమట్టం ప్రమాదస్థాయికి 31 సెంటిమీటర్లు అధికంగా వుంది.

లే పట్టణంలో ప్రధాని పర్యటన వాయిదా

శ్రీనగర్, జూన్ 23

వాతావరణం వక్రంగా లేనందున ప్రధాని శ్రీమతిగాంధీ నేడు జమ్మకశ్మీర్ పెట్టిన లే పట్టణ పర్యటన రద్దయింది.

లే పట్టణంలోనూ, లడక్ పరిసర ప్రాంతాలలోనూ నేడుదయం నుంచి బారీ వర్షాలు పడుతున్నాయి.

వాతావరణం వక్రంగా వుంటే లే పట్టణాన్ని శ్రీమతి గాంధి చేరు వందర్శిస్తారు. రేపు జమ్మకశ్మీర్ ప్రగ్గారియ సందర్శన వాయిదా వేయబడింది.

జలమార్గాలపై కేంద్రం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 23

భగవతి కమిటి సిఫారసు చేసిన విధంగా దేశంలోని కొన్ని జలమార్గాలను జాతీయ జలమార్గాలుగా ప్రకటించే విషయంపై కేంద్ర నౌకా, రవాణాశాఖ రాష్ట్రాల అభిప్రాయాలను కోరింది

భగవతి కమిటి సిఫారసుల ప్రకారం పశ్చిమ్ పీపుల్ కాలువ పూర్తి అయిన తరువాత కలకత్తా, అలహాబాద్ మధ్య జలమార్గాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొనున్నది.

బంగ్లాదేశ్ మీదుగా కలకత్తా - అస్సాంల మధ్య జలమార్గాన్ని తిరిగి ప్రారంభించడంలో సాటు, ఈ జలమార్గంలో నడిచే అనేక వనరుల సద్వినియోగానికి తర్యజలిసుకొన్నది.

ఈ జలమార్గంగుండా ఇప్పటికే లక్ష 24 వేల టన్నుల సరుకుల రవాణా జరిగింది.

జలమార్గాల అభివృద్ధికి అయిదవ ప్రణాళికలో రు. 40 కోట్లను కేటాయించారు.

పాక్ ప్రకటనపై బంగ్లాదేశ్ మందలింపు

కౌలాలంపూర్, జూన్ 23

ఇక్కడ జరుగుతున్న ఇస్లామిక్ విదేశాంగ మంత్రుల జనవ మహాసభలో భారత్ అణు పరీక్ష సమస్యను లేవనెత్తిన పాకిస్తాన్‌ను బంగ్లాదేశ్ నేడు మందలించింది.

అణుపరీక్షపై భారత్ వ్యతిరేకంగా ఇతర దేశాలను కూడగట్టేందుకు పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని పరిశీలకవర్గాలు తెల్పాయి. అణ్వస్త్ర దేశాలమండి హామీ పొందాలని పాకిస్తాన్ ప్రతిపాదనను బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్ఘనిస్తాన్, మలేషియా మరికొన్ని దేశాలు వ్యతిరేకించాయి.

మహాసభలోనేడు రెండవరోజు బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్‌హుస్సేన్ మాట్లాడుతూ "అణుపరీక్ష సమస్యను యీ సమయంలో యీ రోజుల్లో ప్రస్తావించటం బంగ్లాదేశ్, భారత, పాకిస్తాన్ త్రైపాక్షిక ఒప్పందం సృష్టించిన శాంతి, సయోధ్యవాతావరణాన్ని దెబ్బతీస్తుంది"అని అన్నాడు.

అంతకుముందు పాకిస్తాన్ ప్రతినిధి అజీజ్ అహ్మద్ మాట్లాడుతూ అణు బ్లాక్‌మెయిల్‌నుండి అణ్వస్త్రాలు లేనిదేశాలు గట్టి భద్రత, హామీలు పొందేందుకు ఇస్లామిక్ దేశాలు గట్టిగా ప్రయత్నించాలన్నాడు.

డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ మూడు దేశాలు గతాన్ని వదిలి శాంతికై కృషి చేయాలని నిర్ణయించుకున్నాయని, యీ అక్ష సారం నుండి ఎటక్కుటి ప్రక్కకు మరల్చలేదని స్పష్టం చేశారు.

శాంతియుత ప్రయోజనాలకే అణు పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవటం జరుగుతుందని భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అనేక సందర్భాలలో ఇచ్చిన హామీలను పాక్ ప్రతినిధి దృష్టికి డాక్టర్ కమాల్ హుస్సేన్ తీసుకెళ్లారు.

సమస్యను ప్రస్తావిస్తూ అరబ్ దేశాలను బంగ్లాదేశ్ పూర్తి తోడ్పాటు వుంటుందన్నాడు.

అర్థికసంగతిని సంబంధించి లాహోర్ శిఖరాగ్రసభలో నియమించిన నివేదిక కమిటి సిఫార్సులను వెంటనే అమలుచేయాలన్నాడు.

పాకిస్తాన్ ప్రతినిధి అజీజ్ అహ్మద్ తమ్మవసంగంలో భారత్ అణుపరీక్ష అణ్వాయుధ విరోధక ఒప్పందానికి తీవ్రమైన విఘాతం కలిగిస్తుందన్నాడు.

"భారత్ అణు పరీక్ష వల్ల పాకిస్తాన్ భద్రతకు ముప్పు వస్తుందనే మేము ఆందోళన చెందుతున్నాం" అని అజీజ్ చెప్పారు.

ఇస్లామాబాద్, దక్షిణాఫ్రికాలు భారత్‌ను అనుసరించి అణుపరిశోధనలను రూపొందించవచ్చునన్నారు, శాంతియుత ప్రయోజనాలకు నిర్వహించిన ప్రేలుడు అయినా ఆత్మరక్షణకు ఉపయోగించవచ్చునని అన్నారు

"అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం ఉల్లంఘింపబడింది. కాబట్టి, అణ్వాయుధ భయాందోళనలు అంతకంతకూ అధికమవుతున్నాయి కాబట్టి రేపో ఎల్లుండో దక్షిణాఫ్రికా, ఇస్రాయిల్‌లుకూడా భారత ప్రయోగాన్ని అనుసరించొచ్చు కాబట్టి అణ్వాయుధాలులేని దేశాలకు గట్టి హామీలు అవసరమని అనుకున్నా అన్నాడు,

ఈ ఈ ప్రతిపాదనను సమావేశం తీవ్రంగా వ్యతిరేకించాలన్నాడు

గత నెలనవంబరులో లాహోర్‌లో ఇస్లామిక్ సమావేశ జరిగిన నాటికి, ఇప్పటికీ భారత అణుప్రేలుడు మూలంగా పరిస్థితిలో "గుణాత్మకమైన" మార్పువచ్చిందని ఆయన అన్నాడు.

ఖండన

భారత్ అణు ప్రేలుడును సమావేశంలో ఖండించడానికి మాము ప్రయత్నిస్తున్నాం అంటూ వచ్చిన వార్తలను పాక్ ప్రతినిధి ఇక్కడ ఖండించాడు.

ప్రేలుడు ప్రమాదంలో 9 మంది మృతి

మద్రాసువద్ద

మద్రాసు, జూన్ 24

ఇక్కడికి దగ్గరగా ఉన్న మద్రాసు మరువు ఫ్యాక్టరీలో నేటి రాత్రి సంభవించిన ప్రేలుడు ప్రమాదం సంబంధంగా 9 మంది మరణించారు.

తీవ్రంగా గాయపడినవారిలో ఇద్దరువారి అస్వస్థతలో చేర్చారు. ఆ ఇద్దరికి వళ్ళంతా కాలిపోయింది.

ఈ ప్రమాదం విషయమై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

మెడికల్ కాలేజీల గుర్తింపు రద్దుపై త్వరలో నిర్ణయం

బెంగళూరు, జూన్ 23

వైద్య కళాశాలల గుర్తింపు రద్దు సమస్యపై నిపుణుల కమిటీ నివేదికలు పరిశీలించిన తర్వాత త్వరలో నిర్ణయం చేయటం జరుగుతుందని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కరణ్‌సింగ్ నేడిక్కడ తెలిపారు.

వైద్యకళాశాలల్లో సౌకర్యాల పరిశీలనకు ఎన్నదిన నిపుణుల కమిటీలు పదిహేనుల్లో ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో పర్యటిస్తాయి. పర్యటన అనంతరం కమిటీలు సమర్పించిన నివేదికలపై వైద్యమండలి నిపుణులు, రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాల ఆధారంగా నిర్ణయం చేయటం జరుగుతుందన్నారు.

ఈ సమస్యపై తుది నిర్ణయం చేసే ముందు విద్యార్థుల ప్రయోజనాలు, విద్యా ప్రమాణాలను దృష్టిలో వుంచుకోవలసి వుంటుందన్నారు.

కర్నాటక్‌లో అటు ఆంధ్రప్రదేశ్‌లో రెండు మెడికల్ కాలేజీల గుర్తింపు రద్దుకు వైద్యమండలి సిఫార్సు చేసింది.

రైల్వే ఉద్యోగుల సస్పెన్షన్ రద్దు

సి. యస్. టి. యు. సి. నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 23

రైల్వే ఉద్యోగులపై యుద్ధానికి సన్నద్ధమై సస్పెండ్ చేయబడిన ఉద్యోగులందరి తరిగి చేర్చుకోవలసిందిగా రైల్వే మంత్రికి రాష్ట్ర సి. యస్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ వి. సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

సమ్మె విరమించి తిరిగి విధులకు రైల్వే ఉద్యోగుల సస్పెన్షన్, బదిలీలకు ఎదురుచూడకుండా రైల్వే యాజమాన్యం కొనసాగుతున్నదని ఒక ప్రకటనలో శ్రీ సంజీవరెడ్డి అన్నారు. రైల్వే యూనియన్ ఉద్యోగులపై ప్రభుత్వ వైఖరిలో అనవసరమైన అణచివేతను సస్పెన్షన్లు కొనసాగించి కొత్తదనుకున్నారు.

రాష్ట్రపతి సూచనలకు యిచ్చిన తప్పుడు సమాధానాలు రైల్వే ఉద్యోగులు వ్యవహరించి వుండవచ్చునని, అయితే దీనికి ప్రతిగా మూకుమ్మడిగా సస్పెన్షన్లు, బదిలీలను ప్రభుత్వం చేయటానికి లేదని అన్నారు.

అధిక ధరలకు నిరసనగా బెల్లంపల్లిలో ప్రదర్శన

బెల్లంపల్లి, జూన్ 23

అధిక ధరలకు నిరసనగా యువజన సమాజ్ అధ్వర్యాన బెల్లంపల్లిలో ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనలో 800 నుంచి యువతి, యువకులు పాల్గొన్నారు. బెల్లంపల్లిలోని అన్ని వీధులగుండా సాగిన ప్రదర్శన "దాన్ డిపోఆర్డ్యా" ఎక్కువ ధాన్యాన్ని సరఫరా చేయాలని, బ్లాక్ మార్కెటీర్లను కఠినంగా శిక్షించాలి చేసింది. ప్రదర్శనను పట్టణ యువజన సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ జి. నుల్లేటి, శ్రీనివాసన్‌లు నాయకత్వం వహించారు.

"కెంబావుటా" వారపత్రిక

కర్ణాటక కమ్యూనిస్టు సమితి చే

బెంగుళూరు, జూన్ 23

కర్ణాటక కమ్యూనిస్టుసమితి 'కెంబావుటా' అనే కన్నడ వారపత్రికను ప్రచురించబోతున్నది. త్వరలో తొలి సంచిక వెలువడనున్నది. (పి. యస్. యస్.)

బలవంత వివాహం

మచిలీపట్నం, జూన్ 24

కొలకలూరు కాలేజీ విద్యార్థులు అనుసరించిన సోయిన అనకాపల్లి కాలేజీ విద్యార్థిని పట్టుకొని ఇ. కల్యాణిదేవి అనుకోకుండా కనుగొన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

కల్యాణిదేవి కనపడటం లేదని ఫిర్యాదు అందిన మూడు గంటలలోనే అచూకీ తెలుసుకున్నామని పోలీసులు తెలిపారు.

అనపర్తి జూనియర్ కాలేజీ విద్యార్థులు నలుగురు, మరో యిద్దరు తమని ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి యింటికి తిరిగి వస్తున్న కుమారి కల్యాణి దేవిని బలవంతంగా జీపులో ఎక్కించి మచిలీపట్నం తీసుకువచ్చారు. అక్కడ విద్యార్థులలో ఒకరిని వివాహం చేసుకునే విధంగా కల్యాణి దేవిని వత్తిడి చేయటం జరిగిందట.

ఆరుగురు వ్యక్తులను అరెస్టుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు అన్నారు.

త్వరలో మినీ అరబ్ శిఖరాగ్రసభ

కైరో, జూన్ 23

మినీ శాంతి సమావేశంలో తాము ఆమోదించినవంటన పైకెత్తి నిర్ణయించేందుకు త్వరలో మినీ అరబ్ శిఖరాగ్ర సమావేశం జరగవచ్చునని అల్జీరియా విదేశాంగ మంత్రి అబ్దుల్ అజీజ్ బౌతఫ్లికా తెలిపింది.

శిఖరాగ్రసభ ఇంకా జూలైలో జరగవచ్చునని, అయితే కచ్చితమైన తేదీని ఇంకా నిర్ణయించలేదని ఆ వర్గాలు తెలిపింది.

డాక్టర్ రాధాకృష్ణన్ ఆరోగ్య పరిస్థితి

మద్రాసు, జూన్ 23

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి మార్పులేదని వైద్యులు తెలియచేశారు.

వారి ప్రకృతంగా గడిపారు. వారి పరిస్థితి క్రమంగా కొద్దిగా మెరుగుపడుతున్నదని.

సమాచార మంత్రి శ్రీ కరుణానిధి, నెదిలేటి మాదిగలు శ్రీ కె. రామారావు, అన్నాడీ. యం. కె నాయకులు శ్రీ యం. జి. రామచంద్రన్, కె. మనోహరన్‌లు అస్వస్థతతో వున్న రాధాకృష్ణన్‌ను పరామర్శించారు.

ఇనుము, ఉక్కు వ్యాపార్ల బెదిరింపు

న్యూఢిల్లీ, జూన్ 22

ఇనుము, ఉక్కువ్యాపారస్తులు సర్కారు గుప్తదళాన్ని వెంటికి తీసేందుకు అదాయపు పన్నుశాఖ అధికారులు దాడులు ప్రారంభించి ఉంటే, కొందరు అధికారులను వ్యాపారులు పోస్టల్ ద్వారా బెదిరిస్తున్నారు.

గత గురువారంనాడు స్థానిక వ్యాపారులోని వ్యాపారుల లాకర్లను తనిఖీ చేస్తుండగా అధికారులపై కొందరు దాడిచేశారు.

ఈ దాడులు జరుపుతున్న అధికారులు, ప్రత్యేక పన్నుల కేంద్రిదోర్డ్ అధ్యక్షునికి ఉద్యోగులు పోలీసులని తమకు బెదిరింపులు వస్తున్నట్లు తెలియచేశారు.

చుట్టుల కార్మికుల విజయం

తమిళనాడులో

మద్రాసు, జూన్ 23

20 వేల మంది తమిళనాడు చుట్టల కార్మికులు తమ వేతనాల్లో 20 శాతం పెంపుదలను సాధించుకొన్నారు.

యాజమాన్యంతో ఇందుకు సంబంధించిన వొప్పందం జూన్ 6 వతేదీన జరిగింది.

ఎ. ఐ. టి. యు. సి. అనుబంధ సంస్థ అయిన తమిళనాడు డీడీ, సిగార్, టుగాకో సర్కిల్‌లు, సమాజ్ కార్యదర్శి శ్రీ ఎ. యం. గోవు అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్మికసంఘాల సంయుక్త సమితి నాయకత్వాన జరిగిన పోరాటంలో కార్మికులు ఈ విజయాన్ని సాధించుకొన్నారు.

సంయుక్త సమితి ఎప్రిల్ 3 నుండి సమ్మెకు పిలుపు యివ్వగానే, యజమానులు దిగివచ్చి ఎప్రిల్ 8 వ తేదీన తాత్కాలిక ఒప్పందం చేసుకొన్నారు. 100 చుట్టల కట్టకు ఒక రూపాయి చొప్పున పెంపుదల జరిగింది. తుది ఒప్పందం జూన్ 6 వ తేదీన జరిగింది. (పి. యస్. ఎన్.).

అధ్యాన్నంగావున్న మున్సిపల్ హైస్కూళ్లు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూన్ 22

భౌతిక పరిస్థితులు సవ్యంగాలేని విజయవాడ మున్సిపల్ ఉన్నత పాఠశాలలు గతంలో మాదిరిగానే పరీక్షా ఫలితాలు సాధించిన పరిణామం నాలా విచారకరంగా వున్నాయి.

ఒక్క మున్సిపల్ పాఠశాల మాత్రం 54 శాతం ఫలితాన్ని సాధించింది. మిగతా అన్ని పాఠశాలలు 40 శాతం లోపు సాధించాయి. రెండు పాఠశాలలు 17 శాతం మాత్రమే సాధించాయి. దాదాపుగా అన్ని ప్రైవేట్ పాఠశాలలు 70 శాతంపైన సాధించాయి. నిర్మల కాన్వెంట్ వంద శాతం ఫలితాన్ని సాధించింది.

సెకండరీ స్థాయిలో మాదిరిగానే మున్సిపల్ పాఠశాలలో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుతుండగా, ప్రైవేట్ పాఠశాలలో మధ్యతరగతి, ధనిక విద్యార్థులు తల్లి దండ్రులు తొలిసమస్య చెల్లించి చదివిస్తున్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లల జీవితపుటిల్ల ప్రత్యేక శ్రద్ధవహించకపోవటం, చదువుపై తమకు పట్టులేకపోవటం, పాఠశాల భౌతిక పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వుండటం తాము మంచి ఫలితాలను సాధించలేక పోవటానికి కారణమని హెడ్‌మాస్టర్లు తెలిపారు.

మున్సిపల్ వికాసపర్ పాఠశాలలో ఉన్నత స్థాయిలో విద్యార్థులే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చేరటం. ప్రైవేట్ సెకండరీ పాఠశాలలో ఉత్తీర్ణులైనవారు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో చేరడం జరుగుతున్నది. ప్రైవేట్ పాఠశాలల సంఖ్య అధికమవుతున్న కొద్దీ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది.

ఒక్కవెపు చంట

మరోవైపు మార్పింగ్

పాతపట్టణంలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాల చేస్తాలు అధ్వాన స్థితిలో వుండటం నుండి స్పెషల్ పోలీసులకు నివాస గృహంగా తయారయింది. "కాసురూముకు వెనకవైపునుండి పోలీసుల భోజనపుపంట ఘుమాయింపులు, ముందువైపు పోలీసులు మార్పింగ్ చేస్తుంటారు. మధ్యవున్న విద్యార్థులు లాంటి మేనువెప్పే పాఠాలు ఎలా వింటారు."అని ఒక ఉపాధ్యాయుడు అన్నాడు. ఒకవైపు పాఠాలు జరుగుతుండగా మరోవైపు పోలీసులు పేరేడ, పిగరెట్లు త్రాగుతున్నారు.

సి.ఎ.ఆర్.సి. పాఠశాల దాదాపుగా రెండు సంవత్సరాల క్రితం దేవ్యాలు ఆందోళన కారులు "ప్రవేశపాలికి" గురి కావటంతో రెండు షెడ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆందోళనకు గుర్తుగా నేటికీ దగ్ధమయిన షెడ్లు అలాగే వున్నాయి.

ధనాన్ని తేలాయించినప్పటికీ కంట్రాక్టరు నిర్మాణాన్ని పూర్తిచేయలేదని మున్సిపల్ వైస్ఛర్ ఆఫీసర్ చెప్పాడు. 9 నెలన్నరగడుచు లేకపోవటంతో గత సంవత్సరం నిర్మించిన షెడ్లలో క్లాసులు నిర్వహించారు. ఒకే గదిలో రెండు క్లాసులను కూడ నిర్వహించారు. మున్సిపల్ పాఠశాలలలో విద్యార్థులు క్రింద కూర్చుని పాఠాలు వినవలసిందే.

క్యాలెండర్ రీవిజన్ మంజూరు చేయటం మినహా సిబ్బందిపై తమకు ఎలాంటి అధికారం లేదని ఒక హెడ్‌మాస్టర్ చెప్పాడు. ఒక పాఠశాలనుండి మరో పాఠశాలకు కూడ అధికారం లేదు. టీచర్లు చాలా మంచిస్థాయి గలవారని, పట్టణంలోని ప్రముఖ బ్యూరోయర్ కాలేజీలను స్థాపిస్తున్నది మున్సిపల్ టీచర్లేనని ఒక టీచరు చెప్పాడు. అంతేకాదు చెప్పాలన్న ఆసక్తి తమకు క్రమంగా తగ్గిపోతున్నదని, విద్యార్థులను దండించటానికి ఏమాత్రం అవకాశంలేదని టీచర్లు చెప్పారు.

మంచిపనిజేయాలని పాధించలేక పోవటం

(మిగతా 3 వ పేజీలో)

అధ్యాపకుల నిరసన

ఆంధ్ర విశ్వకళాపరిషత్ పరిధిలోని కళాశాలల అధ్యాపకులు తమ సమస్యల పరిష్కారానికి ఈ నెల 26 వ తేదీ నుండి నిరసన ప్రదర్శనలు జరుపనున్నారు.

పేతన స్థంభనకు కేంద్రం యోచన

న్యూఢిల్లీ, జూన్ 22

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగ పరిశ్రమల్లోని ఉద్యోగుల వేతనాలను 10 నెలల నుండి 2 సంవత్సరాలవరకు ఏకీకరించకుండా స్తంభింపచేయాలని కేంద్ర సంస్థాపక రాష్ట్ర వ్యవహారాల ఉపమంత్రి శ్రీ నందా పార్లమెంటులో ప్రకటించారు.

జీతాలు, బోనస్, కరువు, అదనపు బోనస్‌లను గురించి ప్రభుత

విశాలాంధ్ర

1974 జూన్ 24 సోమవారం

నిరుద్యోగం

దౌష్ట్యంలో ఉపాధికల్పన అంతకుముందు సంవత్సరంతో పోల్చితే సంతృప్తికరంగా ఉన్నదట.

బడ్జెట్‌తోపాటు శాసనసభకు సమర్పించిన రాష్ట్ర ఆర్థిక పద్దులపై సమీక్షలో ప్రభుత్వం ప్రకటించిన దీనిని సంతృప్తికరం అనడంకంటే ఆత్మసంతృప్తికరం ఆత్మవంచన అనడం సూటిగా ఉంటుంది.

ఇంతకీ ప్రభుత్వ "సంతృప్తికి" కారణం ఏమిటి? 1972-73 లో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలద్వారా 19 వేల మందికి ఉపాధి కల్పించితే 1973-74 లో 30 వేల మందికి ఉపాధి కల్పించారట.

కాని యిదే సమయంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో నమోదైన ఎంతమంది ఉద్యోగాలకోసం రిజిష్టర్ చేసుకున్నారో అలాంటెబుచూస్తే ప్రభుత్వ "సంతృప్తి" బందారంపై టపటపలాడుతుంది.

1972-73 లో ఆంధ్రప్రదేశ్ లో 3 లక్షల 58 వేల మంది ఉద్యోగాలకోసం రిజిష్టరు చేసుకున్నవారుంటే 1973-74 నాటికి ఈ సంఖ్య 5 లక్షలకు పెరిగిపోయింది. అంటే రెండేళ్ళలో నిరుద్యోగులు లక్షన్నర పెరిగిపోయారు.

రాష్ట్రంలో ఎంతవిపరీతంగా నిరుద్యోగం పెరిగిపోతున్నదో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో రిజిష్టరు చేసుకొన్న ఈ మొత్తం సంఖ్యలద్వారా స్పష్టమవుతూంది.

నేడు మనదేశంలో 85 లక్షలమంది ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో రిజిష్టరు చేసుకున్నవారున్నారు.

కాని వాస్తవంగా నిరుద్యోగం ఎంతవున్నదో ఈ అంకెలు కూడా నిరూపించవు. నిరుద్యోగులుగావుండి రిజిష్టరు చేసుకొనని వారు అసంఖ్యాకంగా ఉన్నారు. ఒక అంచనా ప్రకారం నేడు మనదేశంలో 8½ కోట్ల మందికి చేదామంటే పనిలేక నరకయాతన అనుభవించుతున్నారు.

పెట్టుబడిదారీ ఆర్థికాభివృద్ధి విధానంద్వారా నిరుద్యోగం పరిష్కారంకాదనీ ఈ విధానాన్ని అంతంచేయనిదే జీవనానికి నిరుద్యోగంనుండి విముక్తిలేదని ఆచరణలో రుజువు అవుతూంది.

వ్యవసాయ కార్మిక కూలి రేట్లు పెంపుదలకు ఉద్యమం

జూన్, జులై, ఆగస్టు మాసాల్లో

హైదరాబాద్ జూన్ 19

జూన్, జులై, ఆగస్టు మాసాల్లో వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచడ ఉద్యమాన్ని ప్రధాన సమస్యగా తీసుకొని పని చేయాలని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి అన్ని శాఖలను ఆదేశిస్తూ తీర్మానించింది.

కార్యకర్తలు పెన్షనెందనే పోరాట విధానాలు రూపొందించుకొని పోరాట కమిటీలను ఎన్నుకు చేయాలని కోరింది.

కూలి రేట్లపై సంప్రదింపులు జరపాలని న్యాయమైన రాజకీయదరిపోట్ల సమ్మె పోరాటాలకు ఉపక్రమించాలని సమితి ఆదేశించింది.

జూన్ 14,18 తేదీల్లో ఇక్కడ జరిగిన సమితి సమావేశం, జూన్ 16 జరిగిన వ్యవసాయ కార్మిక దినం కార్యక్రమాన్ని పరిశీలించింది.

రాష్ట్రంలో ఎక్కడ ఎవరికి ఎంత కూలి రేట్లు పెంచాలనే విషయం కార్మికులు, రైతులు, ప్రభుత్వం మధ్య చర్చలు జరగాలని సమితి అభిప్రాయపడింది. ఈ చర్చలద్వారా సాధ్యమైనంత మేరకు కూలి రేట్లు పెంచాలని సమితి కోరింది.

కార్మికులు కోరుతున్న కనీస కూలి రేట్లు ఇవ్వకపోతే సమ్మెలు జరపాలని సమితి తీర్మానించింది.

కనీస కూలి రేట్లు పెంచడం కోసం జరిపే పోరాటాలకు మద్దతు ఇవ్వాలని సమితి ప్రజలను కోరింది.

కనీస కూలి రేట్లు పెంచడం కోసం జరిపే పోరాటాలకు మద్దతు ఇవ్వాలని సమితి ప్రజలను కోరింది.

టెలివిజన్ ద్వారా విద్యాబోధన

1975 జులై నుండి

హైదరాబాద్, జూన్ 20

హైదరాబాద్, కర్నూలు, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలోని 400 గ్రామాలలో 1975 జూలై నెల నుండి ఉన్నతపాఠశాలల్లో టెలివిజన్ విద్యాబోధన కార్యక్రమాలు ప్రారంభించబడతాయని విద్యాశాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు నేడిక్కడ తెలిపారు.

కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒరిస్సా, బీహారు రాష్ట్రాలకు కూడా ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

ఉన్నతపాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయాలు కలగచేసిందని తెలియచేశారు.

ఈ కార్యక్రమాల్లో ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చి ప్రసారాలు జరపబడతాయని తెలిపారు.

కార్యక్రమాలను ఆకాశవాణి రూపొందిస్తుందని అన్నారు.

గ్రామాల్లో టెలివిజన్ రిసీవర్ పెట్టి పాఠశాలల్లో వుంచబడతాయని, పాఠశాలల్లో వర్షాన స్థలం లభించకపోతే పంచాయతీ కార్యాలయాల్లో వుంచుతారని తెలిపారు.

ప్రతి రాష్ట్రంలోను శిక్షణం జరగనుంది. సాయంత్రం జరగనుంది కార్యక్రమాలు ప్రసారం జరుగుతాయి.

అఖిలభారత కాంగ్రెస్ నాయకత్వంలో మార్పులు

అసమ్మతివర్గీయులపట్ల మండి

మద్రాసు, జూన్ 22

తమిళనాడు పార్టీ నాయకత్వంలో మార్పులు తీసుకరావాలని కోరుతున్న కాంగ్రెస్ వాదులు నేడిక్కడ తీర్మానం చేశారు.

రాష్ట్రానికి చెందిన నలుగురు పార్లమెంటు సభ్యులు నేటి రాత్రి కాంగ్రెస్ అధ్యక్షునికి పంపిన టెలిగ్రాంలో పై విధంగా కోరారు. టెలిగ్రాం ప్రతిని వారు ప్రధాన మంత్రికి కూడా పంపారు.

కేంద్ర మాజీమంత్రి శ్రీ ఓ. వి. అళగేశన్, ఆర్. వి. స్వామినాథన్, మాజీ రాష్ట్ర మంత్రి జి. యువరాజన్, యం. ఆర్. నారాయణరెడ్డియార్‌లు టెలిగ్రాంపై సంతకాలు చేశారు.

రేపు జరుగనున్న పి. సి. సి. కార్యవర్గ సమావేశాల్ని వాయిదా వేయవలసిందిగా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ఆదేశించ అంతో ఉత్కంఠమయిన పరిస్థితిని సమీక్షించేందుకు కాంగ్రెస్ అసమ్మతివర్గీయులు నేడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ నివాసంలో సమావేశమయ్యారు. సమావేశానంతరం వారు ఈ టెలిగ్రాం పంపారు.

సమావేశానంతరం శ్రీ కామరాజ్ పత్రికల వారితో మాట్లాడుతూ, స్థానిక నాయకత్వ తర్కభేదాల్ని పరిగణించి పోయామని, అందువల్ల రాష్ట్ర నాయకత్వాన్ని మార్చు చేయాలని పత్రికలవారికి చెప్పారు.

కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం మేజారిటీ సభ్యులను కాపాడుకోలేకపోయిందని చెప్పారు.

పలిండిపాడు హైస్కూలు విశిష్టత

అద్దంకి, జూన్ 22

అద్దంకి జాబుల్ సమీపాన గ్రామ హైస్కూలు మొదటి బ్యాచ్ విద్యార్థులు 17 మంది టెన్త్ క్లాస్ పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం ఉత్తీర్ణులయ్యారు.

వీరిలో ఇద్దరికి డిస్టింక్షన్, 11 మందికి సెకండ్ క్లాస్, నలుగురికి థర్డ్ క్లాస్ వచ్చింది.

యు. బి. బి. యస్. విద్యార్థుల సమ్మె

నిజామాబాద్, జూన్ 19

యు. బి. బి. యస్. మొదటి సంవత్సరం కోర్సులో బాలాజీలాంటి కొన్ని సబ్జెక్టులు ప్రవేశపెట్టడాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ మెడికల్ కాలేజి విద్యార్థులు నేటినుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. జాగేశ్వరరావు ఒక ప్రకటనలో విద్యార్థుల ఈ డిమాండును ఆమోదించాలని యూనివర్సిటీ వైస్ ఛాన్సలరుకు విజ్ఞప్తి చేశారు.

అభిరామి కాటన్‌మిల్ యాజమాన్యం అక్రమ చర్యలు

సూర్యాపేట జూన్ 19

సూర్యాపేటలోని అభిరామి కాటన్ మిల్లుకు చెందిన 10 మంది కార్మికులు తొలగింపు తొ. మోహన్, యస్. అయ్యదొర, కె. కె. సుబ్రహ్మణ్యం, కె. ఆర్. పాలయ్య, పి. రామారావు, యస్. రాము, హెచ్. హిజాయితుల్లాఖాన్, యస్. హేమలూనాయక్, టి. వెంకటరామయ్య పిన్న పాయంత్రం అరెస్టు చేశారు. వారిని నేరం కోర్టు నుండు పోలీసువారు.

ఇన్సులేషన్ అరెస్టు చేయబడిన 18 మంది కార్మికులను బైండోవర్ విడుదల చేయాలని వారి పై అక్రమ కేసులను బనాయించారు.

ఇది ఇలా వుండగా యూనియన్ సంఘం 15 మందికి సస్పెండ్ నోటీసులు జారీ చేసింది. కార్మికులకు సమ్మె నడుస్తోంది. ఎలాంటి నోటీసు లివ్వకుండానే నేటి 13 నుండికి యాజమాన్యం సర్వీసును నుండి తొలగించింది. కరింగ్, వైండింగ్, కాలలో పనిచేసే కార్మికులకు రోజుకు ఒక్క రూపాయి మాత్రమే లభిస్తున్నది. ఈ పరిస్థితిలో ఈ యూనియన్ కార్మికులకు కనీస ఇబ్బందులు పాలుచేస్తున్నది. ఒకవైపు ఉన్న కార్మికులను తొలగిస్తూనే మరో వైపు 13 మందిని కొత్తగా పనులలోకి తీసుకున్నది.

తమిళనాడు కాంగ్రెస్ నాయకత్వంలో మార్పులు

అసమ్మతివర్గీయులు మండి

మద్రాసు, జూన్ 22

తమిళనాడు పార్టీ నాయకత్వంలో మార్పులు తీసుకరావాలని కోరుతున్న కాంగ్రెస్ వాదులు నేడిక్కడ తీర్మానం చేశారు.

రాష్ట్రానికి చెందిన నలుగురు పార్లమెంటు సభ్యులు నేటి రాత్రి కాంగ్రెస్ అధ్యక్షునికి పంపిన టెలిగ్రాంలో పై విధంగా కోరారు. టెలిగ్రాం ప్రతిని వారు ప్రధాన మంత్రికి కూడా పంపారు.

కేంద్ర మాజీమంత్రి శ్రీ ఓ. వి. అళగేశన్, ఆర్. వి. స్వామినాథన్, మాజీ రాష్ట్ర మంత్రి జి. యువరాజన్, యం. ఆర్. నారాయణరెడ్డియార్‌లు టెలిగ్రాంపై సంతకాలు చేశారు.

రేపు జరుగనున్న పి. సి. సి. కార్యవర్గ సమావేశాల్ని వాయిదా వేయవలసిందిగా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ఆదేశించ అంతో ఉత్కంఠమయిన పరిస్థితిని సమీక్షించేందుకు కాంగ్రెస్ అసమ్మతివర్గీయులు నేడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ నివాసంలో సమావేశమయ్యారు. సమావేశానంతరం వారు ఈ టెలిగ్రాం పంపారు.

సమావేశానంతరం శ్రీ కామరాజ్ పత్రికల వారితో మాట్లాడుతూ, స్థానిక నాయకత్వ తర్కభేదాల్ని పరిగణించి పోయామని, అందువల్ల రాష్ట్ర నాయకత్వాన్ని మార్పు చేయాలని పత్రికలవారికి చెప్పారు.

కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం మెజారిటీ సభ్యులను కాపాడుకోలేకపోయిందని చెప్పారు.

పవిత్ర పాడు

ఆకలిగొన్న ప్రజలకు ఆహారం లేదు

కేరళ రాష్ట్రానికి ఆహార ధాన్యాల సరఫరా చెయ్యవలసిందిగా కోరేందుకై ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు, రాజకీయ నాయకులు, ఎం. ఎల్. ఎ.లు, ఎం. పి.లు ప్రతినిధివర్గాలవారిగ్గానైనా కాలం వ్యయం చేసి రాయబారం వెళ్ళడం మామూలే. ఈ సందర్భంగా కూడా ఆ విధంగానే రాయబారం వెళ్ళడం జరిగింది. పార్లమెంటులో ప్రశ్నలకు సమాధానాలు అప్పుడే తయారు చేయబడ్డాయి. కాని ఆహారం కోసం ఎదురుచూస్తున్న ఆకలిగొన్న ప్రజలకు ఆహారం అందడంలేదు. ఈ సందర్భంగా కూడా అదే విధానరకమైన పరిస్థితి కొనసాగుతుందా అనేది విధానమైన అంశం.

వేచి చూడాల్సిన అవసరత

పన్నే చూపాల్లో సంభవించే దీర్ఘకాల పరిస్థితిని ఎదుర్కొనడానికాను, నెలకు కనీసం 15 వేల టన్నుల బియ్యం అదనంగా కేటాయించ వలసిందిగా కోరేందుకై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మేనన్ గత వారం న్యూఢిల్లీ వెళ్ళారు. తర్వాత కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధివర్గం కూడా వెళ్ళింది. ఈ ప్రతినిధివర్గంలో శ్రీ ఎ. కె. ఆంటోనీ, ఇద్దరు కాంగ్రెసుసంస్థలు, ఆహారమంత్రి శ్రీ పాలర్, పి. మజీ. హోంమంత్రి శ్రీ కె. కరుణాకరన్, ఆరుగురు కాంగ్రెస్ ఎం. పి. లు, న్యూఢిల్లీలో బసచేసి వున్నారు. కేరళకు అదనంగా ఆహార ధాన్యాలు సరఫరా చెయ్యవలసిన అవసరతను వివరించేందుకై వీరంతా ప్రధాన మంత్రిని కలుసుకున్నారు. ఈ ప్రతినిధి వర్గాలు వెళ్ళడంవల్ల కొంతవరకు జరిగినదు. అయితే కేంద్రం తన వాగ్దానం మేరకు ఎంతవరకు నని నెస్తుందో వేచిచూడవలసి వుంటుంది. పత్రికలరిపోర్టులు తెలియజేస్తున్నాయి.

జాతీయ సంపదలు ఎక్కువగా వుండటం, సహజవనరులు ఎక్కువగావున్న కేంద్ర రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి, ఆ రాష్ట్రం అవసరాలకు తగినకాలం తక్కువగా వుంటుంది. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం, ఒక్కొక్క రాష్ట్రానికి సరి ఆహారపంపిణీలు ఏర్పాటు చేసివున్నారు. కేంద్ర నిల్వలనుండి 12 లక్షల టన్నుల రేషన్ కొనుగోలుచేయడంకు వీలుగా, కేరళ ఆకలిగొన్న ప్రజలకు సరిగ్గా సాధ్యమైనంత త్వరగా ఆహారధాన్యాలు పంపిణీ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఇతర రాష్ట్రాల నుండి అత్యవసర సరకుల సరఫరాను రాబట్టేందుకు, జాతీయ పంపిణీ రేషన్ షాపుల ద్వారా జరిపించేందుకు రాష్ట్రప్రభుత్వం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది. రేషన్ 12 ఔన్సులకు పెంచవలసివిగాను, ధరల పెరుగుదలను అరికట్టవలసిందిగాను రేషన్ షాపుల నిర్వహణలో జరుగుతున్న అవినీతికరచర్యలు అవి నిర్మూలించేందుకు, ప్రభుత్వోద్యోగుల అవినీతిచర్యల విషయంలో ప్రభుత్వం సకాలంలో కోర్కెంచేసినట్లుగా నిర్మూలించేందుకు తక్కువ తీసుకోవలసిందిగా డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని విస్తృతంగా నిర్వహించవలసిందిగా విజ్ఞప్తి చేసింది. (పి. యస్. యస్.)

కాందిశీకుల పునరావాసానికి పథకం

శ్రీ వెంకటస్వామి వివరణ

హైదరాబాద్, జూన్ 22

ఐదవ పంచవర్ష ప్రణాళికలో బారత కాందిశీకులకు పునరావాసం కల్పించేందుకు కేంద్రం ఒక పథకాన్ని రూపొందిస్తున్నదని కేంద్ర సహాయ, పునరావాసశాఖ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి నేడిక్కడ చెప్పారు.

ఖమ్మం, శ్రీలంకలనుండి వచ్చిన కాందిశీకులలో ఎక్కువమంది వ్యవసాయదారులని, భూమి పరిమితంగా వున్నందున వారి వృత్తిలోనే వారికి పునరావాసం కల్పించడం కష్టంగా వుందని అయనన్నారు.

గృహనిర్మాణానికి రు. 4 వేలు, వ్యాపారాన్ని ప్రారంభించేందుకు రు. 6 వేలు ప్రభుత్వం రుణాలనిస్తున్నదని అయన చెప్పారు.

ఇతర రాష్ట్రాల నుండి అత్యవసర సరకుల సరఫరాను రాబట్టేందుకు, జాతీయ పంపిణీ రేషన్ షాపుల ద్వారా జరిపించేందుకు రాష్ట్రప్రభుత్వం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది. రేషన్ 12 ఔన్సులకు పెంచవలసివిగాను, ధరల పెరుగుదలను అరికట్టవలసిందిగాను రేషన్ షాపుల నిర్వహణలో జరుగుతున్న అవినీతికరచర్యలు అవి నిర్మూలించేందుకు, ప్రభుత్వోద్యోగుల అవినీతిచర్యల విషయంలో ప్రభుత్వం సకాలంలో కోర్కెంచేసినట్లుగా నిర్మూలించేందుకు తక్కువ తీసుకోవలసిందిగా డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని విస్తృతంగా నిర్వహించవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

తమిళనాడులో జూన్ 27 న అఖిలపక్ష సమావేశం

మద్రాస్, జూన్ 22

డి. యం. కె. మినహా అన్ని పెద్ద రాజకీయ పార్టీలు జూన్ 27 న అఖిల పక్ష సమావేశంలో పాల్గొనడానికి అంగీకరించాయని, తమిళనాడు శాసనసభ్యుడు శ్రీ వి. కె. రామస్వామి అసిస్టెంట్ కార్యదర్శి శ్రీ కె. టి. రాజా నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

తమిళనాడు కార్యకర్తలపాలిట వ్యతిరేకంగా పనిచేస్తున్న కార్యక్రమాన్ని మానుకోవలసిందిగా ఈ సమావేశం పిలుపునిచ్చింది.

సమావేశానికి హాజరుకావడానికి అంగీకరించినవారిలో కాంగ్రెస్, సి. పి. ఐ, సి. పి. యం, ముస్లిం లీగ్ వున్నాయి

తమిళనాడు కమ్యూనిస్టు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ యం. శణ్ముగనాథన్, అన్నా డి. యం. కె ప్రధాన కార్యదర్శి శ్రీ యం. జి. రామచంద్రన్ సహా పార్టీ నాయకులు సమావేశానికి అంగీకరించినవారిలో వున్నారు.

చెరకు రైతులకు పాతధరలకు ఎరువులు సరఫరా

ఎస్. యస్. యస్. ఆందోళన

విశాఖపట్నం, జూన్ 23

చెరకు ఉత్పత్తిదారుల ఆందోళన పరిణమించి ఆందోళన పరిణామంగా సంవత్సరాల ప్రాతిపదికన తగ్గుతున్న ఎరువులు సరఫరా తగ్గుతున్నదని, పెరుగుతున్న ధరలకు అదనంగా 'బారిరేటు' పెంచడంవలన రైతులకు నష్టం కలుగుతున్నదని ఎస్. యస్. యస్. ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు.

గ్రామంలోని అన్ని పేటలందు రాజకీయ పక్షాలవారు పక్షపాతం కార్మికులంతా యిక్కడనుండి సమీకృతమైనారు. ఉన్నిపేటం ప్రతినిధులతో సమావేశం జరిపి రోజుకు ఫ్రీక్ వి యాసాయాలు పుచ్చుకునుటకు కూడా పాలించుకోవాలని తీర్మానించుకున్నారు.

కూలిరేటు పెంచుకోవడానికి గతిలో విలువడి పోరాడతామని కూలిపెంచడం కరువు చేస్తూ వత్తిడిని బలపరాలు చేశారు. ఉమ్మడి ఉద్యమ ప్రతిపక్షాలు అర్థ రూపాయి పెరగాలని అన్నారు.

తరువాత 200 మంది వ్యవసాయ కార్మికులు పిలవడంతో గ్రామంలో వి రైతులందరినీ కలుసుకుని, తమ న్యాయమైన కోర్కెను అంగీకరించవలసిందిగా కోరారు.

పెరిగిన తరుణ వ్యవస్థా వ్యవసాయ కార్మికులు కోరిన రేటు యివ్వడానికి రైతులంతా అంగీకరించారు. కాంగ్రెస్ రైతాంగం కూడా యీ సమస్యలో పూర్తిగా సహకరించారు.

మరీలో చీరకల నీరుకొనుటకుగాను కొట్టిన పుండి ధూర్యాముల చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

రోజుకు స్త్రీకి రు. 5 లు పురుషునికి రు. 8 లు రేటుకు తమకుమే పనిచేసేటికి పురుషునికి 7 రూ. యివ్వడానికి రైతులంతా అంగీకరించారు.

పక్కనాగర్లో పక్షతో వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయం సాధించిన గ్రామాల్లో మంచి ప్రభావాన్ని కలుగచేసింది. ఆ గ్రామాల్లో కూడా కూలిరేటు పెంపుదలకు మరింత పట్టుదలతో కృషి సాగుతోంది.

సరిహద్దుల సమస్యపై ఇజ్రాయిల్‌తో రాజీ లేదు

ఈజిప్టు అధ్యక్షులు సాదత్ ప్రకటన

న్యూయార్క్, జూన్ 22

1967 పశ్చిమాసియా యుద్ధానికి పూర్వం వున్న సరిహద్దులకు సంబంధించి ఇజ్రాయిల్‌తో రాజీపడే అవకాశం లేదని ఈజిప్టు అధ్యక్షులు సాదత్ కొలంబియా బ్రాడ్ కాస్టింగ్ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఈ విషయాన్ని టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

ఒక్క అంగుళం కూడ ఇజ్రాయిల్‌కు లొంగేది లేదని అయన చెప్పారు.

జెనీవా సమావేశ పునఃప్రారంభ అయ్యే లోపుగా తుపాకి పోరాటమే మధ్య, ఈజిప్టు, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంప్రదింపులు జరుగుతాయని అయన అన్నారు.

జెనీవా సమావేశాలలో పాలస్తీనియన్లకు ఓటు చేసే హక్కును యివ్వాలని అయన అన్నారు.

ఈజిప్టు, అమెరికా మధ్య ఇజ్రాయిల్‌కు సంబంధించి మునుపటి సమస్యలేమీ లేవని అయన తెలిపారు.

200 కోట్ల డాలర్ల నష్ట పరిహారం

అమెరికాకు ఈజిప్టుడిమాండ్

వాషింగ్టన్, జూన్ 22

1917 నుండి సినాయ్ ప్రాంతంలోని మూడు పంపులను ఇజ్రాయిల్ వినియోగించుకుంటున్న పరిణామంగా తమకు జరిగిన నష్టానికిగాను అమెరికా ప్రభుత్వం 200 కోట్ల డాలర్లు మేరకు నష్టపరిహారం చెల్లించాలని ఈజిప్టు ఆర్థికశాఖ అన్వర్ సాదత్ డిమాండు చేశారు.

అమెరికన్ పి. యి. ఎస్. కెనెడి ఇంటర్వ్యూలో అయన పై విధంగా డిమాండ్ చేశారు.

అయితే కాపుఇటీవల విత్తనాలతో తర్వాత జరిగిన సంప్రదింపులు ఈ విషయం ప్రస్తావించలేదని అయన తెలిపారు.

చెనాచే ఖండాంతర శిలీంధ్రపు ప్రయోగం

మాస్కో, జూన్ 21

చైనా అణు ప్రయోగం.117. శిలీంధ్రం ప్రయోగించారు. అది ఖండాంతర మిసైల్ తెలియులి ప్రయోగం.

ఇన్సులేక పెకింగ్ అణు స్థావరాలను ఖరత్, అసియా ప్రాంత అణ్వాయుధాలకు ఆగ్నేయాసియా దేశాలపైకూడా కేంద్రీకరించగలదు అని నిపుణులు చెప్పినట్లు ఎ.పి.ఎన్. వార్తాసంస్థ పేర్కొన్నది.

క్షిపణిశాస్త్రం లోపం గురించి, పైలెట్ నడిపే విధానం గురించి కోట్ల ప్రశ్నలు మరినంచేందుకు అణు పరిధిని పెంచుగొట్టడమే పెకింగ్‌కు కావాలి అని తెలిసింది.

పి. టి. ఐ. రేట్లు పెంపుదలకు నిరసన

హైదరాబాదు, జూన్ 21

ఆర్. టి. సి. పి. టి. ఐ. రేట్లను విపరీతంగా పెంచడాన్ని హైదరాబాద్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఖండించింది.

ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శైలేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరుగుదలతో పేదలు తుడుపుతున్న విద్యార్థులకు ఇది అదనపు భారం అవుతుందని తెలిపారు.

పెరిగిన రేట్లను ఉపసంహరించవలసిందిగా విద్యార్థులు ప్రత్యక్ష చర్యకు సిద్ధంగా వున్నారని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

క్రీడారంగం

భారత్ ఫాలోఆన్

లండన్, జూన్ 23

ఇంగ్లాండ్‌లో జరుగుతున్న ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు పోటీలో భారతజట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో మూడవ రోజున నేడు 302 పరుగులకు అంతా అవుటయ్యారు. 107 పరుగుల వెనుకంటి వున్న భారతజట్టు ఫాలో ఆన్ అయింది. రెండవ ఇన్నింగ్స్‌లో జట్టు ముగిసేసమయానికి వికెట్ నష్టం లేకుండా రెండు పరుగులు చేసింది.

నేటి రెండవ రోజున ఆట వుంది. వర్షమూ రెండవ ఓటమిని తప్పించుకోవాలని భారత అభిమాన్ని ఎంతో ఆగ్రహిస్తూ ఆగుతుంది.

యార్క్ షైర్ బౌలర్ (కిస్టర్ 48 పరుగులకు నాలుగు వికెట్లు, 38 పరుగులకు ఇంటిపరిను లోపు చేశారు. గవాస్కర్, ఇంటిపరిలో ప్రతిదానంతరం బాట్ చేశారు.

ఓవర్ 6 వికెట్లు కోల్పోయి 52 పరుగులకు మొదటి రోజు ఆట ముగిసింది. గవాస్కర్, ఇంటిపరిలో తమ బాటింగ్ రోజుల్లో, విశ్వనాథ్ మాత్రం ఇంగ్లాండ్ బౌలింగ్‌ను గట్టిగా ఎదుర్కొన్నారు. గవాస్కర్ 48 పరుగులు, విశ్వనాథ్ 32 పరుగులు చేశారు.

భారత అటగాళ్ళలో కొందరికి వ్యక్తిగత కృషిపరాయణంలో పోటీ వుందని వ్యాఖ్యానించారు.

ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ కిర్టన్ 87 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోయి తన ఇన్నింగ్స్ ముగించింది. టి విరామం పదుగురు అనంతరం అయన మూడు బంతులలో రెండు వికెట్లు తీసుకున్నాడు.

బాడేకర్, ప్రభాకర్, మదన్‌లాల్ తిరిగి ఈ టెస్టులో పనిచేయాల్సి వచ్చింది. బాడేకర్ 18 పరుగులు, ప్రభాకర్ ఒక్క పరుగు చేశారు. మదన్‌లాల్ ఒక్క పరుగు కూడా చేయలేదు.

తండ్రులు సమ్మెలో పాల్గొంటే పనినుండి కొడుకుల తొలగింపు

కావలి, జూన్ 20

ఇటీవల రైల్వే సమ్మెలో తల్లిదండ్రులు పాల్గొన్నారనే కారణంతో వారి పిల్లలను పని నుండి తొలగించిన సంఘటన నేడిక్కడ జరిగినట్లు వెల్లడి అయింది.

దాదాపు 2 సంవత్సరాలు పర్మినెంటుపనిలో కాలాసర్ లేబర్‌గా పనిచేస్తున్న పి. వి. సుబ్రహ్మణ్యం కుమారుడు అంకయ్యను, కిరి పాలు కుమారుడు ప్రసాదును, చి. తిరుపతయ్య కుమారుడు సుబ్బయ్యను, అబ్దుల్ అహ్మద్ మొహియుద్దీన్ కుమారుడు హాసీదును, మహమ్మద్ యూనస్ కుమారుడు మున్నాలను తొలగించారు. డి. కంగయ్య కుమారుడు తండ్రిశేఖరాపురం పనిచేయడం తొలగించారు.

ఇందుకు కారణం తల్లి, తండ్రులు సమ్మెలో పాల్గొనడంవల్ల నే.

కండ్రులు చేసారని చెప్పబడే తప్పులకు పిల్లలను శిక్షించడం అనేది వారికి ప్రభుత్వం చేసే తప్పుగాదని కార్మికులు భావించుతున్నారు.

పగసాధింపు వ్యతిరేకదినం

రైల్వే కార్మికులు ఎడ పగసాధింపు చర్యలకు వ్యతిరేకంగా తమకు 15 వ తేదీన నిర్వహించిన శ్రీ వి.ఆర్.పి. రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో జరిగింది.

సభలో శ్రీయుతులు పి. రామమూర్తి, పి. వి. రావు, రామకుండయ్య, రాజు, పి. సుబ్బారావు పై. సుందరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వ్యాఖ్యలు-విమర్శలు

ఫాసిస్టు ఉద్యమ లక్షణాలు

ప్రత్యేకాంధ్ర ఉద్యమ సందర్భంలో అలక్షిత శక్తులు సేనలు, వారి నాయకులు కనీస ప్రజా తంత్ర పద్ధతులను పైకం కాలరాయడానికి ఏ విధంగా ప్రయత్నిస్తారో మనకు తెలుసు. కాసేపట్లోనే కుటిలంగా రాజీనామాలు యిప్పించడానికి వారు అవలంబించిన పద్ధతులు-పాలిస్టుమూకల పాశవిక తర్జనలు శిక్షకుకలిగిన విషయమూ అందరికీ విదితమే.

నేడు వీహెచ్‌లో సర్వోదయ నాయకుడు, అసర అహింసామూర్తి, "సార్టీ కరాత్ ప్రజాస్వామ్యవాది" అయ్యాడని పేరులతో పిలవబడుతున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన జరపబడ్డ రద్దుకై జరుగుతున్న ఆందోళన పట్టి పెద్దిరెడ్లకు పేస్తున్నట్లో ఇటీవల వచ్చిన వార్తలు పుష్కలం చేస్తున్నాయి.

"నీహార్ రాష్ట్రపతిపట్ల రాజీనామా చేయవలసిందిగా ఇనిపించిన పద్యుడు శ్రీ రామకిషన్ కాదరి ని, నవనిర్మాణ సమితి పద్యుల పదుంచుట్లు ఇనుపగొలుసుకట్టి రాంచీపట్టణ ప్రధాన వీధులలో 40 నిముషాలపేపు పూరేగించారు. ఈ పూరేగింపు పందిర్యంలో పద నిర్మాణ సమితి పద్యుల అవర్యకర వినాదాలు చేశారు. ఈ సంఘటన జరుగుతున్న సమయంలో శ్రీ జయప్రకాశ్ నేడు వీహార్‌లో "ఎవరి ప్రయోజనాల రక్షణకు "పాటుపడుతున్నారో" ఈ ఫాసిస్టుఉద్యమ లక్షణాలు చెప్పక చెబుతున్నాయి.

పార్టీ రహిత ప్రజాస్వామ్యం. అవర ణలో ప్రజాస్వామ్యసహిత ఫాసిస్టు ఉద్యమంగా ఎలా పరిణమించుతున్నదో నిరూపించడానికి ఈ ఒక్క సంఘటన చాలు. ఇటువంటి సంఘటనలు నేడు బీహారులో నిత్యకృత్యమయ్యాయి.

భూస్వామ్య దౌర్జన్యవర్గాలు కుటుంబాలను, బ్లాక్ మార్కెటీర్లు, దొంగనిల్వదారులను కాంగ్రెస్లు మొదలైన పక్షపాతంగ్రస్తు నిరిపర్గాలు కుటుంబాలను చెందిన విద్యార్థులు - యువకులు ఇట్టి దుర్మార్గాలను సాగించడంలో నాయకత్వం వహించు తున్నారు.

ఏవ దాత్మక భూసంస్కరణలను, ఇతర మౌలిక, ఆర్థిక, సామాజిక మార్పులను అడ్డుకోవటానికి ప్రజా అసంతృప్తిని పక్కదొవలు పట్టించడానికి ప్రతి పక్షాలు ప్రత్యేకాంధ్ర ఉద్యమం పేరిట ఆంధ్రప్రదేశ్‌లో ఎలుగెత్తి విద్రోహకర ఉద్యమాన్ని తీసుకొ

అస్సాంలో వంద గ్రామాల మునక

బ్రహ్మపుత్ర వరదలవల్ల

గౌహతి, జూన్ 22

బ్రహ్మపుత్ర, దాని ఉప నదులు పొంగి అనేక చోట్ల నేడు గండ్లు పడటంతో అస్సాంలో వంద గ్రామాలకు పైగా మునిగి పోయినట్లు. ఆపదధ్యాతంగా ప్రకటించ వరదల కారణంగా గుర్తించడం యత్నిస్తున్నట్లు అందిన వార్తలు కూడా తెలియజేసింది.

ఇంతవరకు ప్రాణనష్టమేమీ సంభవించలేదు. అయితే విస్తృత ప్రాంతాలలో వరి, అనేకవార పంటలు తీవ్రంగా కొనగలిగి లేదా నష్టపోవడమని జరిగింది.

వరద తగ్గుముఖం పట్టిన అనంతరం ఎన్నికలకు ఎంత నష్టం వాటిలిందీ అంచనా వేయడానికి వీలవుతుందని అధికార ప్రతినిధి తెలిపాడు.

విద్యార్థుల, యువకుల సత్యాగ్రహం

అధిక ధరలకు విరసనగా

గౌహతి, జూన్ 19

నిత్య తీవ్రతరమవుతున్న వస్తువుల పెరుగుదలకు విరసనగా అస్సాం వేలమంది విద్యార్థులు, యువకులు నేడిక్కడ డిప్యూటీ కమిషనర్, నట్ రెవిన్యూ అధికారుల కార్యాలయాలముందు సత్యాగ్రహం జరిపారు.

పోలీసులు విద్యార్థులను అరెస్టుచేసి, వారి తరలించి విడుదల చేశారు.

అస్సాం విద్యార్థి, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన ఈ సత్యాగ్రహం నిర్వహించబడ్డది.

జనతాంత్రిక్ విధాయక్ దళ్ ఏర్పాటు

పాట్నా, జూన్ 20

జనతాపక్ష ప్రజాస్వామ్య వ్యతిరేక, నియంతృత్వ విధానాలకు నిరసనగా పార్టీకి రాజీనామా జరిపిన 11మంది శాసన సభ్యులు బుధవారం జనతాంత్రిక్ విధాయక్ దళ్ అనే కొత్త పార్టీని స్థాపించారు.

